విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

మంగళవారం 16 జూలై 2024 8 పేజీలు

ఆరోపణలు కాదు..నిరూపించండి

- భూకబ్జాలు ఎక్కడ చేశానో చూపించు
- రెండు నెలల తర్వాత ఒంగోలులోనే ఉంటా
- ప్రజల పక్షానే పోరాడతా..
- విల్లా జోలికొస్తే తగిన బుద్ధి చెప్తా
- వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తా
- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లపై మాజీ మంత్రి బాలినేని ధ్వజం

విశాలాంధ్ర- ఒంగోలు : నాపై, నా కొడుకు పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మీ దగ్గర ఆధారాలు ఉంటే చూపి నిరూపించండి అంటూ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పై మాజీ మంత్రి, వైసీపీ నాయకులు బాలిలేని శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో ఓటమి చెందిన తర్వాత హైదరాబాద్ కి వెళ్లిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి సోమవారం తొలిసారిగా ఒంగోలు విచ్చేశారు.ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియాలో ఆయన మాట్లాడుతూ తనపై దామచర్ల ఆరోపణలు చేస్తూనే ఉన్నారన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు తనను హవాలా మంత్రి అని ప్రచారం చేశారన్నారు. చెన్నై దగ్గర దొరికిన డబ్బు నల్లమిల్లి బాలు తనదేనని ఒప్పు కున్నారన్నారు. ఇప్పుడు బాలు టిడిపిలోనే ఉన్నారని, విచారణ చేయించుకోవచ్చు అన్నారు. అలాగే వివాదాస్పద బ్రాహ్మణ భూమి విషయంలో ఒకరైన ఒంగోలు వెంకట సుబ్బారావు నుండి దామచర్ల రూ. 7 కోట్లు తీసుకోలేదా అని ప్రశ్నించారు. రెండవ వ్యక్తి వెంకటరెడ్డి ఇప్పుడు టిడిపిలో లేడా అన్నారు. భూ కబ్జాలకు సహకరించలేదని పెద్దిరెడ్డి సూర్య ప్రకాశ్ రెడ్డి టిడిపిలో చేరలేదా అన్నారు. భూకబ్జాలు చేసింది తమ పార్టీ వాళ్లు కాదని, ఇప్పుడు టిడిపిలో ఉన్న వారేనని అన్నారు. ప్రభుత్వ భూములు లేవా అని ప్రశ్నించారు. ఒంగోలులో మంచి నీటి కోసం నిధులు తెచ్చామని మిగతా 2 లో ...

కబ్జా భూములపై
విచారణ చేయిస్తాం

- శ్రీకరి విల్లాస్‌లో అవినీతి జరిగింది
- ఐదు సార్లు అధికారం ఇస్తే కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదు..
- గంజాయి బ్యాచ్ ఎక్కడున్నా వదిలేది లేదు
- పేకాట తప్ప పాలన చేతకాని వ్యక్తివి నీవు
- బాలినేనిపై ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల ఫైర్

విశాలాంధ్ర- ఒంగోలు : నీవు, నీ కొడుకు చేసే అవినీతిని భరించలేక ఒంగోలు ప్రజలు ఓడించి, పూర్తిస్థాయిలో విశ్రాంతి ఇచ్చారని, హాయిగా విశ్రాంతి తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి హితవు పలికారు. స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో దామచర్ల మాట్లాడుతూ ఓట్ల కౌంటింగ్ రోజున మధ్యలోనే లేచి కుటుంబంతో సహా హైదరాబాద్ పారిపోయిన బాలినేని ఇప్పుడు వచ్చి పూర్తిగా నిర్వీర్యం అయిపోతున్నావు పార్టీని కాపాడే వ్యక్తిలా అవాకులు చవాకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనే ప్రశ్నలు వేసుకుంటూ, ఆయనే సమాధానం చెప్పుకుంటూ మానసికంగా, ఆరోగ్య సమస్యతో బాలినేని ఉన్నారని, ఆయన సరైన హాస్పిటల్ లో చికిత్స చేయించుకోవాలని అన్నారు. ఒంగోలు వాసులు బాలినేనిని, అతని కొడుకు ఆగడాలని భరించలేకే గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో తనను ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.ఒంగోలులో ఎన్నికల ముందు అరాచకాలు సృష్టించింది మీరు కాదా అన్నారు. తాము ప్రమాణ స్వీకారం చేసి కనీసం నెలరోజులు మిగతా 2 లో ...

రెవెన్యూ అధికారులపై విచారణకు ఆదేశం

విశాలాంధ్ర - వేటపాలెం : 'త్రిశంకు స్వర్గంలో నివేశన స్థలాలు గృహాలు' అంటూ విశాలాంధ్ర దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి కదలిక వచ్చింది. అక్రమంగా భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై జిల్లా యంత్రాంగం స్పందించింది. ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన మహిళా వీఆర్వో ప్రమేయం ఉందని ఆదివారం వచ్చిన కథనంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. పలువురు బాధితులు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు.

– మండల పరిధిలోని చేనేతపురి కాలనీ, దత్తక్షేత్రం కాలనీ, జగనన్న కాలనీలలో జరిగిన భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలపై విచారణకు స్థానిక రెవెన్యూ, సచివాలయ సిబ్బందిని దూరంగా ఉంచి, సమగ్ర విచారణ జరిపి, యావత్తు ఖాళీ స్థలములు, రోడ్ మార్జిన్స్ గుర్తించి, ఆక్రమణలను తొలగించి సామాజిక అవసరాలకు కేటాయించమని, ఆక్రమణలకు, భూకబ్జాలకు పాల్పడిన వారిని, వారికి సహకరించిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సోమవారం మిగతా 2 లో ...

అర్జీలపై అశ్రద్ధ వహిస్తే సహించం

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలపై అధికారులు అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి కలెక్టరేట్ కు వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 112 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని కలెక్టర్ చెప్పారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రతి అర్జీని అధికారులు పరిశీలించాలని, తన పరిధిలో పరిష్కరించే అంశాలపై దృష్టి సారించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందకపోతే మరొకరితో విచారణ జరిపించాలని ఆదేశించారు. అర్జీలు పునరావృతంగా అధికారులు చిత్తశుద్ధి, నాణ్యతా ప్రమాణాలతో పరిష్కరించాలన్నారు. రేపల్లె ఆర్డిఓ పరిధిలో మూడు, విద్యుత్ శాఖలో రెండు, మునిసిపాలిటీలో మరొకటి మిగిలినవి ఆయా శాఖల్లో ఇప్పటికే 17 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మీ వద్దకు వచ్చిన బాధితులకు సాధ్యమైనంతవరకు మీ పరిధిలో న్యాయం చేయండి. అలా చేయలేకపోతే సాధ్యం కాదని వివరిస్తూ స్పష్టంగా చెప్పాలన్నారు. ఆర్ఓఆర్‌లో ఉన్న వివరాలు పూర్తి స్థాయిలో స్థిరంగా ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం కింద పంట కాల్వలు, చెరువుల పూడికతీత పనులలో 100 రోజులు పని దినాలు తగ్గకుండా నిరుపేదలకు ఉపాధి చూపాలని అధికారులను ఆదేశించారు.నకిలీ విత్తనాల విక్రయాలపై అధికారులు ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. నకిలీ విత్తనాలతో వివిధ పంటలు సాగు చేసే రైతులు, ఆక్వా రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంట కాల్వల మరమత్తు పనులపై ఎంపీడీవోలు, తహసిల్దార్లు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రస్తుతం పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదలైనందున తాగునీటి చెరువులన్నిటిని పూర్తిగా నింపాలన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు నియోజకవర్గంలోని సంక్షేమ అభివృద్ధి రైతుల సమస్యలను పరిష్కారంనకు కృషి చేయలని సంతనూతల పాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు, ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాను విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడుతూ ఎస్ఎన్ఆర్ నియోజకవర్గంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు కారుమంచి కాలువ పనులు పలు సంక్షేమ అభివృద్ధి పనులపై చర్చించి పనులు జరిగే విధంగా చూడాలని కోరారు.

అన్నా క్యాంటీన్లకు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలులో అన్న క్యాంటీన్ల నిర్వహణకు స్థానిక గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు రూ. లక్ష రూపాయల విరాళం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు కు అందజేశారు.గత ప్రభుత్వంలో స్థానిక ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన 4 అన్నా క్యాంటీన్ను ఏర్పాటు చేయగా వైకాపా ప్రభుత్వం వచ్చాక జగన్ రెడ్డి అన్న క్యాంటీన్ లను పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టాడు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వం చేత నడిపించేంతవరకు వుండకుండా పేదల ఆకలి తీర్చేందుకు నగరంలోని 4 అన్నా క్యాంటీన్ వద్ద దామచర్ల జనార్ధన్ వారి స్వంత నిధులు, దాతల సహకారంతో పునః ప్రారంభించడం జరిగినది.దాతలు తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. దీంతో గత 29 రోజులుగా ఒంగోలు నగరంలో వున్న 4 అన్నా క్యాంటీన్ల వద్ద అన్నదానం నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు జనార్దన్ ఆకలి తీరుస్తున్నారు.ఈరోజు ఒంగోలు గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున లక్ష రూపాయలు అన్నా క్యాంటిన్ కు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు తాతా ప్రసాద్, సెక్రటరీ పేర్ల రమేష్, ట్రేజరర్ బి శంకర్, స్పీకర్ జి చెంచు రామారావు, జి రామ కృష్ణ, ఐ రాజ్ కుమార్, పుట్లూరి సురేష్, సిహెచ్ యస్వంత్ పాల్గొన్నారు.

ఘనంగా దామచర్ల ఆంజనేయులు జయంతి

విశాలాంధ్ర- ఒంగోలు : ప్రకాశం జిల్లా పెద్దాయన, మాజీ మంత్రివర్యులు విద్యాదాత స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 95వ జయంతి సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు ఒంగోలు నగరంలోని బాపూజీ కాంప్లెక్స్ వద్ద నున్న ఆంజనేయులు విగ్రహానికి, పార్టీ కార్యాలయంలోని విగ్రహాలకు నివాళులర్పించారు. జనార్దన్ మాట్లాడుతూ ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి, తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు మా పెద్దాయన నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేవారని తెలిపారు.

అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, డిఆర్వో విశ్వేశ్వర రావు, ఎస్.డి.సీలు వర కుమార్, శ్రీమతి ఝాన్సీ లక్ష్మిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమంనకు సంబంధించి ఆన్ లైన్‌లో వచ్చే అర్జీలను సంబంధిత శాఖల హెచ్.ఓ.డిలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్జీదారులకు నిర్ణీత గడువు లోగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో భాగంగా రవాణా శాఖ రూపొందించిన గోడ ప్రతులు, బ్యానర్లను జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ, డిటీసీ శ్రీమతి సుశీలతో కలసి ఆవిష్కరించారు.

కబ్జా భూములపై విచారణ చేయిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

కూడా కాలేదని, ఈలోపే ఒంగోలులోని అపార్ట్మెంట్లకు నోటీసులు ఇచ్చి డబ్బులు వసూలు చేస్తున్నానని ప్రచారం చేయటం దుర్మార్గమన్నారు. అక్రమాలు పాల్పడిన వారిని వదిలేది లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా టిడిపి మహిళలను దగ్గరుండి కుట్టించేందుకు ప్రయత్నించింది నీవు కాదా, సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టిడిపి నాయకుడు మోహన్, మహిళల పై దాడి చేయించి కొట్టించింది నీవు కాదా, రిమ్స్ హాస్పిటల్ పై 400 మంది కార్యకర్తలతో, గంజాయి గ్యాంగ్ తో దౌర్జన్యం చేయించింది నీవు కాదా, అన్నిటికీ వీడియోలతో సహా సాక్షాలు ఉన్నాయని ఎవర్ని వదిలి ప్రసక్తి లేదని హెచ్చరించారు. శ్రీకరి విల్లాస్ లో అవినీతి జరిగిన మాట వాస్తవమే అన్నాడు. త్వరలో ఎంక్వయిరీ జరుగుతుందన్నారు. అవినీతి బయటపడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. విల్లాస్ కు రోడ్డు ఫేస్ లో ఉన్న భూములకు సగం ధర ఇచ్చి దౌర్జన్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకుంది మీరు కాదా.కావాలంటే నేరుకు వారి చేత మీడియా సమావేశం కూడా ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా ఒంగోలు నగరంలో భూ కబ్జాలకు పాల్పడింది మీరు కాదా, ఇసుక నుండి, గ్రానైట్ నుండి, బార్ల నుండి, వ్యాపారుల నుండి లంచాలు అడిగి తీసుకొని నీ కొడుకు కాదా అని ప్రశ్నించారు. ఒంగోలు ప్రజలకు తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చి ఐదు సార్లు గెలిచిన నువ్వు ఇప్పటివరకు ఎందుకు తాగునీరు అందించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చి కేవలం నెల రోజులైంది అని, త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఒంగోలులో గంజాయి బ్యాచ్ ని వదిలేది లేదన్నారు. అంతేకాకుండా సుబ్బారావు గుప్తా పై దాడి చేసి వీడియో తీసి పైశాచిక ఆనందం పొందిన వారిని ఎవరిని వదిలి ప్రసక్తే లేదన్నారు. బాలినేని ఒంగోలు వదిలి పారిపొమ్మని ఎవరు చెప్పలేదు అన్నారు. ఆయన ఒంగోలులోనే ఉండాలని, తాము తప్పు చేస్తే నిలదీయాలని హితము పలికారు. ఇసుక, రైస్, మద్యం అమ్ముకునే పాలన జగన్ ది అని, తమది ప్రజా పాలనని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు తెలుగుదేశం, జనసేన ఒంగోలు సీటును అడిగింది నీవు కాదా అని ప్రశ్నించారు. ఒంగోలు కార్పొరేషన్ లో రెండు రోజుల్లో ఎంతమంది ఉంటారో తెలుస్తుంది అన్నారు. బాలినేని నూరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ నువ్వు ఇప్పు పార్టీలోకి రావాలని సిద్ధంగా ఉన్నా, పార్టీలో చేర్చుకునేందుకు మేము సిద్ధంగా లేవని బాలినేనిని హెచ్చరించారు.నీవు పార్టీలోకి రావాలంటే నీపై ఉన్న అవినీతి మరకలను చెరిపేసుకొని రావాలన్నారు. మా పార్టీ జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా ఉందన్నారు.

ఘనంగా మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు జయంతి

విశాలాంధ్ర-సింగరాయకొండ : శింగరాయకొండలోని కందుకూరు రోడ్‌లో మాజీ మంత్రి దామ చర్ల ఆంజనేయుల 95వ జయంతి వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దామచర్ల సత్య పాల్గొని దామచర్ల ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సత్య మాట్లాడుతూ కొండపి నియోజకవర్గం అభివృద్ధి వైపు నడిపించాలని దానికోసం దామచర్ల కుటుంబం ఎప్పుడూ తోడు ఉంటుందని దామచర్ల సత్య తెలిపారు. తెలుగుదేశం హయాంలోనే రానున్న రోజుల్లో సైతం ఈ నియోజకవర్గ కోసం దామచర్ల కుటుంబం తోడు ఉంటుందని అదే స్థాయిలో ప్రధానంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో సింగరాయకొండ నుండి అత్యధిక మెజారిటీ వచ్చిందని ఈ నమ్మకానికి అండగా ఈ సింగరాయకొండను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య కూనపురెడ్డి సుబ్బారావు ఇమ్మడిశెట్టి రామారావు సుదర్శనంటి గిరి గాలి హరిబాబు మించలచలబ్రహ్మయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులపై విచారణకు ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయితీ చేనేతపురి, దత్తక్షేత్రం, జగనన్న కాలనీలలో నిరుపయోగంగా ఉన్న ఇంటి స్థలాలు మరియు గృహాలను సర్వే చేసి చట్టబద్ధంగా లేనివారికి నోటీసులు జారీ చేసి, సదరు ఇంటి స్థలాలు, గృహములను తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులైనవారికి కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. కాలనీల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఈరోజుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అవినీతి రెవెన్యూ అధికారుల కారణంగా స్థానికులు కొందరు ఇండ్ల స్థలాలను, గృహాలను కొనుగోలు చేయడం అమ్ముకోవడం చేస్తున్నారని, రెవెన్యూ అధికారులు సొంతంగా ప్లాట్స్‌లో తాత్కాలిక బేస్ మెంట్స్ నిర్మాణం చేసి వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. రెండు వేలమంది నివాస యోగ్యమైన ఈ మూడు కాలనీలకు స్మశానం లేదని, వెంటనే భూమి కేటాయించాలని కలెక్టర్ ను కాలనీ వాసులు కోరగా, స్పందించిన కలెక్టర్ చీరాల ఆర్ డి ఓ తో చరవాణిలో మాట్లాడి, తక్షణమే అవినీతి అధికారులపై రిపోర్ట్ చేసి చర్యలు తీసుకోవాలని, కాలనీల్లో ఉన్న ఆక్రమణలను తొలగించి, అనర్హులకు నోటీసులు జారీచేసి,స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు గృహాలు, నివేశనా స్థలాలు ఇవ్వాలని ఆదేశించగా, అందుకోసం కాలనీల్లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసి మొత్తం లబ్దిదారులను ఫీల్డ్ లో తనిఖీలు నిర్వహించి తగు చర్యలు చేపడతామని ఆర్. డి. ఓ. కాలనీ వాసులకు తెలిపారు. కలెక్టర్, ఆర్ డి ఓ లను కలిసినవారిలో అనుభం వెంకటేశ్వర్లు, మచ్చా శేఖర్, ధనుంజయ్‌లు ఉన్నారు.

ఆరోపణలు కాదు..నిరూపించండి

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు వాసులకు మంచినీరు ఇవ్వాలని, పాలనపై దృష్టి సాధించాలని హితవు పలికారు. వేసిన శ్రీకరి విల్లాలో అక్రమాలు జరిగాయి అంటూ ప్రశ్నించడానికి సుబ్బారావు గుప్తా ఎవరన్నారు. విల్లాస్ ప్లానింగ్ లో 24 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని గుర్తించి దానిని పక్కన పెట్టినట్టు చూపామన్నారు. విల్లాస్ దగ్గరికి ఎవరైనా దౌర్జన్యం చేయడానికి వస్తే చెప్పుతో కొడతామని హెచ్చరించారు. నేను మా విజయం కూడా వ్యాపారాలు చేసుకోవద్దా అని ప్రశ్నించారు. రాజశేఖర్ రెడ్డి మహవిక్తుల విగ్రహాలు కూల్చడం తగదన్నారు. రాజశేఖర్ రెడ్డి, ఎన్టీ రామారావులు రాజకీయాలకతీతంగా గొప్ప వ్యక్తులు అన్నారు.తాము ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కూలిస్తే చూస్తూ ఊరుకున్నామని, రాజశేఖర్ రెడ్డి విగ్రహాల జోలికి వస్తే మాత్రం తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. రెండు నెలల తర్వాత జిల్లాలో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటాన న్నారు. రాజకీయాలనుండి తప్పుకుందామని గతంలో ఆలోచించాను అన్నారు. అయితే టిడిపి నేతలు చేస్తున్న అవినీతిని వ్యతిరేకిస్తూ తాను రాజకీయాలలో కొనసాగుతానని, ప్రజల పక్షాన నిలిచి పోరాడతానని అన్నారు. వచ్చే ఎన్నికలలో తానే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పేర్కొన్నారు. తన ఆస్తులు నైనా పోగొట్టుకుంటాను గానీ, కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యకర్తలపై చేయి వేస్తే తనపై చేయి వేసి నట్లే అన్నారు. దమ్ముంటే నేరుగా తనతో పెట్టుకోవాలని సవాల్ విసిరారు. తన భూకబ్జాల ఆరోపణ పై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు విచారణ జరిపించి నిగ్గు తేల్చాలని కోరారు.

ప్రకాశం జిల్లా గొడ్డు పోలేదు

ప్రకాశం జిల్లా నాయకులకు గొడ్డు పోలేదని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. పక్క జిల్లాకు చెందిన వ్యక్తి ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. జిల్లాలో కార్యకర్తలకు అండగా నిలిచే వ్యక్తులు చాలామంది ఉన్నారు అన్నారు. అక్క జిల్లా నుంచి అరువు తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు ఈ మీడియా సమావేశంలో ఒంగోలు నగర్ మేయర్ గంగాడ సుజాత, వైసిపి నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కటారి శంకర్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని అరికడదాం

విశాలాంధ్ర-దొనకొండ: ఈ నెల 18 నుండి ఆగష్టు 2వ తేది వరకు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధి బాధితులను గుర్తించాలంటూ డిప్యూటి పారా మెడికల్ అధికారి డా. సుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక స్త్రీ నిధి కార్యాలయంలో వైద్య సిబ్బందికి కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. లెప్రే అను మైక్రో బ్యాక్టీరియా కారణంగా ఈ వ్యాధి వస్తుందని, దీనిని తొలి దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాక ముందే చికిత్స చేసి నయం చేయవచ్చన్నారు. అటువంటి వారికి వెంటనే వైద్యం అందించి కుష్టు వ్యాధిని అరికడదామని సుబ్బారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, వైద్యులు శ్రీనాయక్, సునీత, హెల్త్ సూపర్‌వైజర్లు ప్రభావతిదేవి, ఫ్లెమింగ్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

దామచర్ల ఆంజనేయులుకు ఘన నివాళి

విశాలాంధ్ర-దొనకొండ: తేదపా ఆవిర్భావ సమయంలో పార్టీలో చేరి కొండెపి నియోజకవర్గం నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దేవదాయ శాఖ మంత్రిగా దామచర్ల ఆంజనేయులు విశేష సేవలందించారు. అటువంటి నేత 95వ జయంతి సందర్భంగా సోమవారం తెదేపా మండల నాయకులు వీరపనేని వెంకన్నచౌదరి ఆధ్వర్యంలో పలువురు ఒంగోలులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాచగొర్ల వెంకటయ్య, కామేపల్లి చెంచయ్య, వల్లపునేని వెంకటస్వామి, వల్లపునేని ఆదినారాయణ, తాండ్ర వెంకటేశ్వర్లు, వైకే చౌదరి, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, సింగమనేని హనుమంతరావు, వీరాంజి తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మిర్చి రైతులను ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మన్నె సాంబశివరావు, బాణాల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ఖరీఫ్ లో విస్తారంగా రైతులు మిర్చి పంట పండించి, గుంటూరు మిర్చి యార్డులో గిట్టుబాటు ధర లేకపోవడంతో చాలామంది రైతులు గుంటూరులోనే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న శీతల గిడ్డంగులలో నిల్వ ఉంచారన్నారు. ప్రస్తుతం ధరలు విపరీతంగా తగ్గిపోవడం వలన రైతులకు నష్టం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి మిర్చి ఎగుమతులను పెంచి, ముఖ్యమంత్రి చొరవ తీసుకొని వ్యాపార వర్గాలతో, అధికారులతో మాట్లాడి మిర్చికి గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు. రేట్లు తక్కువగా ఉండడంతో ఈ సీజన్లో రైతులు మిర్చి పంట వేసేందుకు భయపడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు కేవీ కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, రైతులు లక్ష్మయ్య, బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

13 మంది హిజ్రాలకు గుర్తింపు కార్డులు

వయోవృద్ధునికి శ్రవణ యంత్రం పంపిణీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలోని పలువురు హిజ్రాలకు సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీం అన్సరియా గుర్తింపు కార్డులు అందజేశారు. మర్రిపూడి మండలం రేగళ్లగడ్డ గ్రామానికి చెందిన వయోవృద్ధుడు లక్ష్మీనరసింహకు శ్రవణ యంత్రం అందజేశారు. ఒంగోలు పట్టణానికి చెందిన గోపనబోయిన మానస, హాసిక,గంగోత్రిబొప్పన మైత్రి కే ఆరాధ్య,కే భార్గవి, లల్లి,అమూల్య,స్వరని రమ్య రెడ్డి సునీత, అక్షయ, మానస అను 13 మంది హిజ్రాలు ఇందుకోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. వీరి అర్హతలు పరిశీలించిన తదుపరి జిల్లా కలెక్టర్ దరఖాస్తుదారులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఐఏఎస్ తోపాటు ప్రకాశం జిల్లా విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి జి అర్చనతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఉల్లగల్లు విద్యార్థినికి ట్రిపుల్ ఐటీ సీటు

ఉపాధ్యాయుల హర్షం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని చిన్న ఉల్లగల్లు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు చదివి అనంతరం నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు గురుకుల పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన రావినూతల బ్లెస్సి అమూల్యకు కడప జిల్లాలోని ఇడుపులపాయలో ట్రిబుల్ ఐటీ సీటు సాధించడం పట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బ్లెస్సి అమూల్యను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన బి.పురుషోత్తమరావు ఆ పాపను అమ్మనబ్రోలు పాఠశాలలో చేర్పించారు. బ్లెస్సి అమూల్య తమ వద్ద ఐదో తరగతి వరకు పూర్తిచేసి కష్టపడి చదివి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా బ్లెస్సి అమూల్యను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన వారిలో ఎస్కే మస్తాన్ వలి, కృష్ణ నాయక్, గానుగపాటి ఎలీషా, దారం వెంకటరమణారెడ్డి, సిహెచ్ పద్మావతి, సిహెచ్ జయరామిరెడ్డి, ఎస్కే నాయబ్ రసూల్, ఎస్కే అబ్దుల్లా అభినందించారు.

సచివాలయంలో కందుల పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : బోడవాడ సచివాలయంలో 30 శాతం రాయితీతో కందులను సోమవారం సర్పంచ్ చనమాల కొండయ్య చేతల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వినయ్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటిలింగం, ఐటిడిపి కోఆర్డినేటర్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి శివయ్య, రత్తయ్య, మల్లికార్జున, శ్రీను గ్రామ రైతులు పాల్గొన్నారు.

విచక్షణ రహితంగా మందులు వాడొద్దు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తాము వేసిన పంటలలో విచక్షణ రహితంగా మందులు వాడినట్లయితే పంటలు దిగుబడి తగ్గుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని వివి శేషమ్మ అన్నారు. మండలంలోని పులిపాడు గ్రామంలో గల రైతు సేవా కేంద్రం నందు సోమవారం భూసార పరీక్ష లు, వనరుల వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమం ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షల ఫలితాలఆధారంగా ఎరువులు వినియోగించుకోవాలన్నారు. విచక్షణారహితంగా మందులు వాడితే నేల, గాలి, నీటి కాలుష్యం తోపాటు సాగు ఖర్చులు పెరిగి రైతులకు ఆదాయం తగ్గుతుందన్నారు. జిల్లా వనరుల వ్యవసాయ అధికారిని ఏ శైలజారాణి మాట్లాడుతూ రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని కోరారు. మట్టి నమూనా తీసే విధానాన్ని పాటించి వాటి ఫలితాల అనుగుణంగా ఎరువుల వాడకం, సమస్యాత్మక భూముల యాజమాన్యం గురించి వివరించారు. దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులు అధికారుల సూచనలు పాటించి పంటలపై పెట్టుబడి తగ్గించుకునే వ్యవసాయ పద్ధతులు పాటించాలన్నారు. మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అందజేస్తున్న పథకాల గురించి రైతులకు వివరించారు. వీఆర్వో జి కోటయ్య, వీ ఏ ఏ క్రాంతి రత్న రైతులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన హరిబాబుపై చర్యలు తీసుకోవాలి

మోహన్ కుమార్ ధర్మ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కులం పేరు పెట్టి దుషిస్తున్న కార్యదర్శి హరిబాబుని శిక్షించాలని ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు మోహన్ కుమార్ ధర్మ డిమాండ్ చేసారు. మండలంలోని ఉప్పు గుందూరు గ్రామ మహిళ సర్పంచ్ దేవరకొండ జయమ్మను దళిత మహిళా సర్పంచ్ కావడంతో నిరంతరం కులం పేరు పెట్టి దూషిస్తూ కార్యదర్శి హరిబాబు ను తీవ్రంగా శిక్షించాలని ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ కుమార్ ధర్మ పేర్కొన్నారు సోమవారం పంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రజాప్రతినిధులు ఎన్నుకోబడిన వ్యక్తిని కేవలం దళిత కులంకు చెందిన వారు కావడం తో తరుచూ ఆమెని చదువు లేని దానివని ,పందుల కాపరులు అని దూషించడం సరికాదు అని అన్నారు. గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి ఇద్దరు సమన్వయంతో పని చేసి గ్రామ అభివృద్ధి చేయవలసింది పోయి అగ్రకులాలకు చెందిన గ్రామ నాయకులు కనగాల శ్రీను, జాలాది సురేంద్ర తో కలిసి గ్రామంలో పనులకి ససేమిరా అనడం సరైన పని కాదన్నారు సర్పంచ్ విధులకు ఆటంకం కలిగించి కులం పేరుతో దుర్భాష లడిన కార్యదర్శి హరిబాబు, అతనికి మద్దతూ తెలుపుతున్న కనగాల శ్రీను , జాలాది సురేంద్రలపై ఎస్ సి ఎస్ టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని కోరారు. అదేవిధంగా పాలపర్తి యానదిరావు మాట్లాడుతూ తరాలు తరబడి ఈ గ్రామంలో కులాకు, పార్టీలక అతీతంగా అందరూ కలసి అన్నదములు వలే పరిపాలన సాగేది అని కార్యదర్శి హరిబాబు రాకతో అగ్రకులాలకు సలాం దళిత వర్గాలకు దూరం అంటూ చేస్తున్న వైఖరి సరికాదన్నారు. వెంటనే దళిత మహిళా దేవరకొండ జయమ్మను దుర్భాషలడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ఎరుకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎరుకుల హక్కుల పోరాట సమితి లీగల్ అడ్వజర్ ప్రతాప్, నాగయ్య, పాలపర్తి యనదియరావు ,సర్పంచ్ దేవరకొండ జయమ్మ, వెంకటేశ్వర్లు , రాంబాబు, కుంభ శ్రీను పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ఆసరా ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన మోదీ 3.0 ప్రభుత్వం - లౌకిక ప్రజాస్వామ్యం పరిరక్షణ అనే అంశంపై సదస్సు నిర్వహించనున్నట్లు ఆసరా సహాయ కార్యదర్శి ఎంసి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సుకు ప్రధాన వర్తగా ప్రముఖ సామాజిక, రాజకీయ, విశ్లేషకులు టి. లక్ష్మినారాయణ, ఆసరా అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు గారు, హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు ఒంగోలులోని సిపిఐ కార్యాలయం (మల్లయ్య లింగం భవనంలో) ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజాసామికవాదులు, మేధావులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నేతలు, పాల్గొని విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వ వైద్యశాల ముందు గేట్లను తొలగించాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న గేట్లను తొలగించాలని టిడిపి నాయకులు సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నాగమహేశ్వరికి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు మండలంలోని ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం రోగులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారని, వైద్యశాల కాంపౌండ్ గోడకు గతంలో 2గేట్లు ఉన్నాయి. గేట్లు మూత వేసి షాప్‌లు పెట్టుకున్నారు, ఆ షాపులను తొలగించి ఆ రెండు గేట్లను ఓపెన్ చేయించాలని సూపర్డెంట్ డాక్టర్ మహేశ్వరికి మండల నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బట్టు సుధాకర్‌రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, బట్టు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ జోగి వెంకటనారాయణ,కళ్ళే ఏడుకొండలు, పొందుగుల రామిరెడ్డి, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పాఠాలు ఆంగ్లంలోనే చెప్పాలి..

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల ఏకలవ్య గురుకుల పాఠశాల యందు సోమవారం విద్యార్థులు పాఠశాల యందు సెంట్రల్ సిలబస్ ఉన్నందున, ఇటీవల కొత్తగా నియమించిన ఉపాధ్యాయులు బదిలీపై రావడంతో విద్యార్థులకు బోధన చేయటంలో భాష సమస్యగా ఉందని, విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వర్ సింగ్ భరద్వాజ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యార్థులకు మాకు లాంగ్వేజ్ ప్రాబ్లం ఉందని తెలియజేశారు. దీంతో ఎంఈఓ మస్తాన్ నాయక్ గురుకుల పాఠశాలకు వెళ్లి, విద్యార్థులతో మాట్లాడి విద్యార్థులకు ఇంగ్లీషులో నే బోధన చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ మధ్యకాలంలో వచ్చిన లెక్చరర్లు ఇంగ్లీషులో చెప్పవలసిన పాఠాలు, ఇంగ్లీషు చెబుతూ, మధ్యలో హిందీలో చెబుతున్నారు అని స్టూడెంట్స్ మాకు అర్థం కావడం లేదు అని ఎంఈఓ మస్తాన్ నాయక్ కు తెలియజేశారు. దీంతో విద్యార్థులకు ఇంగ్లీషులోనే బోధన చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ విషయంపై ఎంఈఓ మస్తాన్ నాయక్, ఉన్నతాధికారి దృష్టికి తీసుకెళ్తారని తెలియజేశారు.

పంట సాగు హక్కు పత్రాలపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల 2, రైతు సేవా కేంద్రం నందు పంట సాగు హక్కు పత్రాలపై రైతులకు సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని, సీసీ ఆర్ సీ,ఉపయోగాలు రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఐఏలు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : దాతలు ఇచ్చిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆర్ఐఓ సైమన్ విక్టర్ బాబు పేర్కొన్నారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పీవీఆర్ ఇంటర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి కార్యక్రమం ప్రభుత్వం వల్ల సాధ్యం కాదని స్వచ్ఛంద సంస్థల ద్వారా సహాయసకారాలు పొందుతున్నామని తెలిపారు. విద్యార్థులు దాతలు ఇచ్చిన నోట్ పుస్తకాలను సక్రమంగా వినియోగించుకొని చక్కగా చదువుకోవాలని ఆయన కోరారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దోస్తీ ఫౌండేషన్ ద్వారా గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పేదలకు అనాధలకు తన ఫౌండేషన్ ద్వారా సాకారం అందిచేసిన దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్ బాషా అభినందనీయుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ తారకనాథ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి ఐ శ్రీనివాసరావు, ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ తన్నీరు సురేష్, గొల్లపూడి రవి, జడ శ్రీనివాసరావు, నత్తల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతులకు అవగాహన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కౌలురైతులు గుర్తింపు కార్డులు తీసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే తోడ్పాటును అందిపుచ్చుకోవాలని వీఆర్వో చంద్ర సూచించారు. సోమవారం ఆయన ఉప్పుగుండూరు పంచాయతీ కార్యాలయంలో కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుగుర్తింపు కార్డుల ద్వారా పంట రుణాలు, నష్టపరిహారం, వ్యవసాయ. మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలుకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దీని ద్వారా కౌలు రైతులకు భరోసా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ స్రవంతి, హార్టీ కల్చర్ సహాయకురాలు సోని, రైతు సంఘం నాయకుడు తూబాటి శ్రీకాంత్ సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

విశాలాంధ్ర-ముండ్లమూరు : చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని న్యాయవాది పరిటాల సురేష్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం చట్టాలపై అవగాహన కార్యక్రమం కేజీబీవీఎస్ఓ ఏ సునీత అధ్యక్షతన జరిగినది. ఆయన మాట్లాడుతూ నేర రహిత సమాజం కోసం ప్రతి విద్యార్థి, పౌరుడు కృషి చేయాలన్నారు. ప్రాథమిక హక్కులకు ఆటంకం కలిగితే ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకోవాలని తెలియజేశారు. కేజీ బీవీ ఎస్ ఓ ఏ సునీత మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసులోపు ఆడపిల్లల కు వివాహాలు చేయడం నేరమన్నారు. చదువులో పిల్లలు పోటీపడి చదవాలన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు కే రత్నం మాలినీ దేవి, పి ఝాన్సీ, వీ రత్నకుమారి, డి ధన రేఖ, యశోద, మంజుల, విజయ, కల్పవల్లి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'ను కలసిన ఆర్ఎంసీ

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని మండలంలోని లక్ష్మీ నర్సాపురం పంచాయతీ పుట్టంనాయుడుపల్లి గ్రామానికి చెందిన మండల టీడీపీ నాయకులు రాయవరపు మాల్యాద్రి చౌదరి కుటుంబ సభ్యులతో సోమవారం మర్యాద పూర్వకముగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను ఉగ్ర నరసింహ రెడ్డి దృష్టికి మాల్యాద్రి చౌదరి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులు మోపాడు మాజీ ఎంపీటీసీ రాయవరపు ఝాన్సీలక్ష్మి, రాయవరపు నానిలతో కలిసి మాల్యాద్రి చౌదరి జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు ను ఉగ్ర నరసింహ తెలియజేశారు.

చిన్నారులకు సేవ సంతోషాన్నిస్తుంది : మారెళ్ల

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజంలో ధనవంతులు పేద విద్యార్థుల చదువులకు ఆర్థికంగా అండగా ఉండాలని ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు అన్నారు. సోమవారం న్యాయవాది పోకల వెంకట రామారావు మనవరాలు అడపా ధార్మిక శ్రీనిధి జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని బొమ్మరిల్లు అనాధ చిన్నారుల ఆశ్రమం నందు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బొమ్మరిల్లు చిన్నారులకు భోజనంతో పాటు నోట్ బుక్స్ పండ్లు కాయలు బట్టలు అందజేశారు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ మాట్లాడుతూ పుట్టిన రోజున ఆడంబరాలకు పోకుండా ఇలా సమాజ సేవ ప్రశంసనీయమన్నారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బేస్తవారిపేట మండల అభివృద్ధికి ఎలాగైతే కృషి చేశానో ఇప్పుడు కూడా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి, అందరం కలిసి బేస్తవారిపేట మండలాన్ని జిల్లాలోనే అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేద్దామని తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు సమావేశంలో లేవనెత్తిన సమస్యలను అధికారులు తదుపరి జరగబోయే సర్వ సభ్య సమావేశం లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖలపై పలువురు ప్రజాప్రతినిధులు పలు ఆరోపణలు చేశారు. ఎంపీడీఓ టి. పార్వతి, తహశీల్దార్ బి పద్మావతి, జడ్పీటీసీ వెంకటరాజు, ఎంఈఓలు కె. కాశయ్య, సీవీ రమణారెడ్డి, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరుకు చెందిన వ్యాపారవేత్త, సేవాతత్పరుడు కొత్తూరి వెంక టేశ్వరరావు జన్మదినాన్ని పురస్క రించుకొని సోమవారం స్థానిక శ్రీభవానీ మహిళా మండలిలో జీవనంసాగిస్తున్న వృద్ధులకు నూతన దుస్తులను పంపిణీ చేసి పండ్లు, స్వీట్లు అందించారు. మహిళ మండలి యాజమాన్యం కొత్తూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వినీత, భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి, రామమోహ నరావు, సాయి, కొత్తూరి కుటుంబ సభ్యులు ఉన్నారు.

విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన

విశాలాంధ్ర - మార్టూరు : రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యూత్ స్కిల్స్ డే సందర్భంగా మార్టూరులోని వీరగంధం డిగ్రీ కాలేజ్ నందు విద్యార్థిని విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ మీద అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ ,లెక్చరర్ వీరగంధం డిగ్రీ కళాశాల , అద్దంకి వారు విద్యార్థులకు వృత్తి ,వ్యాపార , ఉద్యోగ పరమైన స్కిల్ డెవలప్మెంట్ గురించి విద్యార్థు లకు అవగాహన కల్పించడం జరిగినది . ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షు లు మద్దుమాల కోటేశ్వరరావు సెక్రటరీ మాదాల సాంబశివరావు ప్రిన్సిపాల్ రావి అంకమ్మ చౌదరి మాజీ అధ్యక్షులు ఇంటూరి ఆంజనేయులు కొర్రపాటి ఖాజారావు, షేక్ ఖాజా హుస్సేన్ రోటరీ సభ్యులు అంకారావు, లక్ష్మీనారా యణ , మాచవరపు శ్రీనివాసరావు కాలేజీ అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

తడి,పొడి చెత్తను వేరు చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : తడి చెత్త పొడి చెత్తలను తప్పనిసరిగా వేరు చేయాలని టీడీపీ నాయకులు గుదే తారక రామారావు , ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో మహి ళలకు ఒక్కొక్కరికి రెండు డస్ట్ బిన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత అనేది ప్రభుత్వ ప్రధాన అజెండా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాడుపడాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రిసైక్లింగ్‌కు వినియోగించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో నీరు, గాలి కలుషితం కాకుండా మనుషులకు జంతువులకు జలచరాలకు ప్లాస్టిక్ ప్రమాదంగా మారుతుందని అన్నారు.తడి చెత్తను ఎరువు తయారీకి ఉపయోగించాలని ఎట్టి పరిస్థితుల్లో తడి చెత్త పొడి చెత్త కలపకూడదన్నారు. పరిసరాలను నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచాలి.నీరు కలుషితమయితే అతిసారం ప్రబలు తుందన్నారు. ప్రాణాంతకంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ మస్తాన్ బి , గుదే తారకరామారావు కొరటాల వంశీకృష్ణ, ఎంపీడీవో శివ సుబ్రహ్మణ్యం , వివోఆర్డీ సిహెచ్ శ్రీనివాస రావు, సెక్రటరి ఏ రాణి నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రా వు తదితరులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుల సమావేశం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో సోమవారం ఉదయం ఖాతాదారుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా బ్యాంకు ఏర్పాటు చేసి 22 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖాతాదారుల మధ్యలో బ్రాంచ్ మేనేజర్ విక్రమ్ తేజ కేకును కోసి బ్యాంకులో ఉన్నటువంటి ఖాతాదారులు అందరికీ అభినందనలు తెలిపారు. ఈ బ్యాంకులో సీనియర్ సిటిజన్స్‌కి ఫిక్స్ డిపాజిట్లపై 0.5శాతం వడ్డీ ఇస్తున్నామని తెలిపారు. ఖాతాదారులతోపాటు బ్యాంకులో విధులు నిర్వహించే కోటేశ్వరరావు వందన పాల్గొన్నారు.

బురదమయంగా పాఠశాల ప్రాంగణం

- ప్రాంగణంలోనే భారీ వాహనాలు నిలుపుదల
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మున్సిపాలిటీ పరిధిలో గల పలు అప్పర్ ప్రైమరీ ,ఎలిమెంటరీ పాఠశాలల ఆవరణ అంతా కలుషిత వాతావరణం వర్షపు నీటి తో బురదమయంగా దర్శనమిస్తు న్నాయి. గత ప్రభుత్వ హయాంలో నాడు నేడు క్రింద నిధులు మంజూరైనప్పటికీ కొన్ని పాఠశా లలు మాత్రమే అభివృద్ధి చేశారు. పట్టణంలో మునిసిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎలిమెంటరీ ,అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఆవరణ అంతా చాలావరకు బురదమయం వర్షపు నీరు చేరటంతో విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి స్థలం లేక నాలుగు గోడల మధ్యనే విద్యని అభ్యసించాల్సిన పరిస్థితి ఎక్కడ నెలకొందనీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పట్నంలోని ప్రకాశం మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాల ప్రాంగణంలో రంగస్థల కళాకారులు ,సినీ పరిశ్రమ కళాకారులు, దూర ప్రాంతాల నుండి వచ్చి ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో రాష్ట్రస్థాయి నాటక పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండేవారు. ఆ విధంగా ఓపెన్ ఎయిర్ థియేటర్ కళా రంగానికి నిలయంగా ఉండేది రాను రాను కళాకారులు, కళాభిమానుల ఆదరణ తగ్గిపోవడంతో గత ప్రభు త్వం ప్రకాశం మునిసిపల్ పాఠశాలలో గల కళా వేదిక ఓపెన్ ఎయిర్ థియేటర్‌ను ధ్వంసం చేసారు. దాని స్థానంలో సచివాలయాలు కొంతకాలం, తిరిగి చేయూత మహిళా మార్టులు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా మున్సిపల్ పారిశుధ్య కార్మికుల పరికరాలు, చెత్తాచెదారం తొలగించే ట్రాక్టర్లు ,చెత్త బళ్ళు ,జేబీసీ యంత్రాలు ,ఈ స్కూలులోని విద్యా ర్థిని, విద్యార్థులు ఖాళీ సమయంలో మానసిక ఉల్లాసానికి పాటలు ఆడుకోవాలంటే ఆట స్థలము లేక ఆటలకు దూరం అవుతున్నారు. అంతేకా కుండా మున్సిపాలిటీ పరిధిలోని పలు అప్పర్ ప్రైమరీ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలు కలుషి తంగాను వర్షం వస్తే వర్షపు నీరు బురద మయింగాను పాఠశాలల్లోనికి వెళ్లి విద్యార్థులు చదువుకోవాలంటేనే ప్రాంగణా లంతా కలుషిత వాతావరణం బురదమయంగా వర్షం నీరుతో ఉండటంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూడా ఇబ్బందులు పడుతున్నారు . నాడు - నేడు కింద నిధులు కేటాయించినప్పటికీ అవి సక్రమంగా వినియోగం కాక కొన్ని పాఠ శాలలు అభివృద్ధి చెంది, మరికొన్ని పాఠశాలలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయనే చెప్పవచ్చు. విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి అలాంటి క్రీడలకు దూరంగా ఉండి కేవలం చదువుకే విద్యార్థిని విద్యార్థులు పరిమితం కావడం పట్ల విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకులు, అధికారులు, పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు ,వార్డు కౌన్సిలర్లు ,మున్సిపల్ పాఠశాలల అభివృద్ధిపై ముఖ్యంగా క్రీడా ప్రాంగణంలో విద్యార్థులు ఆటలు ఆడుకునే విధంగా వసతులు కల్పించి అభివృద్ధి చర్యలు చేపట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

ఉన్నత వ్యక్తిత్వం చంద్రమౌళి సొంతం

ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

విశాలాంధ్ర - చీరాల : ఉన్నత భావాలతో శాసన సభ్యునిగా చేనేత బిడ్డగా చీరాల చరిత్రలో తనదైన ముద్రను వేసుకున్న మానవతా వాది మాజీ శాసనసభ్యుడు సజ్జ చంద్రమౌళి అని చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య అన్నారు. ప్రఖ్యాత వైద్య నిపుణులు, మాజీ ఎమ్మెల్యే సజ్జ చంద్రమౌళి 97వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక గడియార స్తంభం వద్ద చంద్రమౌళి విగ్ర హానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలను పాలించే అవకాశం వచ్చినప్పుడు పాలకుడు చేసిన మంచిని ప్రజలు గుర్తుపెట్టుకుంటారని చీరాల చరిత్రలో శాసన సభ్యులుగా సజ్జ చంద్రమౌళి చేసిన మంచి పనులే నేటికీ ప్రజల ప్రేమకు కారణమ న్నారు.కులమతాలకు అతీతంగా చీరాలను చంద్ర మౌళి అభివృద్ధి పథంలో నడిపారని చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు.అనంతరం పలువురు వక్తలు సజ్జ చంద్రమౌళి చేసిన మంచి పనులు,ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్ర మంలో టీడీపీ సీనియర్ నాయకురాలు సజ్జ హేమ లత,గుర్నంటి చంద్రమౌళి,కొత్తవరపు జనార్ధన్, గజ వల్లి శ్రీనివాసరావు,గంజి పురుషోత్తం,కొమ్మన బోయిన రజిని,మంచాల రామిరెడ్డి,యర్ర శివ నాగ మల్లేశ్వరి,ఉప్పు శాంతమ్మ,కారంపూడి పద్మిని, ఎం ఆర్ఎఫ్ రమేష్,నారా తిరుపతయ్య,తేజ, రత్న బా బు,సయ్యద్ బాబు, చంద్ర,రాజా, టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోగల పందిళ్ళపల్లి గ్రామంలోని రెండు ప్రాథమిక పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి సంఘం వారు సోమవారం స్కూ ల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు బట్ట మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థుల వసతుల రూపకల్పన కు పూర్వ విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించి బాగా చదివి ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థి సంఘం కార్యదర్శి దశరథరా మిరెడ్డి, సభ్యులుపృధ్వి రాజు, పృధివి వీరాంజనేయులు, రామ బ్రహ్మం, పోలకం బాలాజీ ,పాఠ శాల ఉపాధ్యాయులు ప్రధానో పాధ్యా యులు ఎస్వీ లక్ష్మి, బాజీ వలి, ఉపాధ్యా యులు పల్లవి శ్రీమన్నా రాయణ, ప్రసాద్, గాయత్రి పాల్గొన్నారు.

ఘనంగా కేసన జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : బీసీల హక్కుల సాధన కోసమై అలుపెరగని పోరాట యోధుడు కేసన శంకర్రావు అని టీడీపీ నాయకుడు కేసన వెంకట పమిడియా అన్నారు. సోమవారం బీసీ నేత కేసన శంకర్రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కూచినపూడిలోని స్థానిక టీడీపీ కార్యాల యంలో కేసన వెంకటపమిడయ్య ఆధ్వర్యంలో శంకరరావు జన్మదిన వేడుకలు జరిగాయి. ఎంపీటీసీ బొర్రా సురేంద్ర కేక్ కట్ చేసి కేసన శంకర్రావు బడుగు, బలహీన, వెనకబడిన ,తరగతుల వారికి ఎంతగానో ఉపయోగపడు తున్నారన్నారు. తెలుగుదేశం నాయకులు కేశన వెంకట పమిడియ్య మాట్లాడుతూ పంచాయతీకి ఎన్నో నిధులు తీసుకొచ్చి పంచాయతీ అభివృద్ధి కోసం ఇప్పటికీ పోరాడుతున్న రని, వారికి శ్రీ అయ్యప్ప స్వామి ఆయురారోగ్య అష్టైశ్వర్యాల తోటి నూరేళ్ల జీవించాలని ఆశీర్వదిస్తూ కొని యాడారు. ఈ కార్యక్రమంలో కేసన సోమ య్య, నాగ ముత్యాలమ్మ , లుక్కా సోమేష్, ఉప్పాల బ్రహ్మయ్య, కేసన అంజిబాబు, గుర్రం కోటయ్య ,చంద్రమౌళి, బొర్రా వెంకటస్వామి, జంపని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో యారవ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని పడమర కట్టకింద పల్లి గ్రామానికి చెందిన బికారి కుమార్తె ఓణీల ఫంక్షన్ కార్యక్రమం సోమవారం ఘనముగా జరిగింది. మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఖాజావలి, మహ బూబ్ బాషా, ఖాజారసూల్ పాల్గొన్నారు.

మొక్కుబడిగా 'మీకోసం'

విశాలాంధ్ర-టంగుటూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. అయితే అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. మీకోసం కార్యక్రమంలో తమ గోడును వెల్లబోసుకోవడానికి మండల తహసీల్దార్ కార్యాలయానికి పలు రకాల సమస్యలతో వచ్చిన ప్రజలు తహశీల్దార్ కోసం మధ్యాహ్నం ఒంటి గంట వరకు వేచి చూసి ఉసూరుమంటూ వెనుతిరిగారు. ఆయన ఎందుకు రాలేదు కారణం తెలిసి ప్రజలు ఆశ్చర్యపోయారు. వీడియో కాన్ఫరెన్స్ జరుగుతుండడంతో తహసిల్దార్ పొరుగు మండలమైన జరుగుమల్లి తాసిల్దార్ కార్యాలయంలో పాల్గొనడానికి వెళ్లారని కార్యాలయ సిబ్బంది ప్రజలకు తెలియజేశారు. అయితే టంగుటూరు తహశీల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కు సంబంధించిన ఉపకరణాలు పనిచేయడం లేదని ఒకరు దొంగిలించబడినవని మరొకరు ప్రజలకు తెలపడంతో ఖంగుతిన్నారు, వారి సమస్యలను పరిష్కరించుకోలేని వారు ప్రజల సమస్యలను పరిష్కరిస్తారా అని అసహనంతో వెనువిరికి వెళ్లారు. అధికారులలో జవాబుదారీతనము కూడా కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మేము ఎప్పటికైనా ఇక్కడి నుండి ట్రాన్స్ఫర్ అవుతాము అనే ఉద్దేశంతో అధికారులు ప్రజా సమస్యల పట్ల చొరవ చూపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. మీకోసం కార్యక్రమంలో అధికారులకు వినతులు అర్జీల రూపంలో తెలియజేస్తున్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం ఎంత మేరకు పరిష్కరించారు అని ప్రశ్నించే ప్రజాప్రతినిధులే కరువయ్యారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అవధాన ప్రక్రియ తెలుగుభాషకు గర్వకారణం

విశాలాంధ్ర - చీరాల : తెలుగుభాషలో ఉన్న అవధాన ప్రక్రియ ప్రపంచంలో ఎక్కడా లేదని,ఇది అద్భుతమైన విజ్ఞానంతో కూడిన మన ఆస్తి అని సహజ సాహితీ సంస్థవ్యవస్థాపకులు,కవి వడలి రాధాకృష్ణ అన్నారు.అవధాని మానేపల్లి నాగ కుమార శర్మ చేత అష్టావధానం ఆదివారం రాత్రి విద్యా కాలేజీ లో జరిగింది.సభాధ్యక్షులు గా కోడూరి ఏకాంబరేశ్వర బాబు మాట్లాడుతూ అవధానము అనే సాహిత్య ప్రక్రియ తెలుగు వారి సొత్తు అని ప్రపంచం లో ఏ భాష లోను లేని ఈ అవధానంలో ముఖ్యమైన వ్యక్తి అవధానిఅంటే ఎంతో ఏకాగ్రత వున్న పండితుడని అన్నారు. విశేషమైన భాషా పాండిత్యం, సమయస్ఫూర్తి , కల్పనా చాతుర్యము , చమత్కారం సరి అయిన పాళ్ళలో ఉండాలని అన్నారు.కలం, కాగితం పట్టక. కేవలం తన ధారణ లతో, మధ్య మధ్య ఏకాగ్రతను భంగపరస్తూ అప్రస్తుత ప్రసంగి వేసే వింత ప్రశ్నలకు సముచితంగా సమాధానం చెబుతూ, కవితా వ్యాసంగం కావించడం అద్భుతం అని అన్నారు.నారిపెళ్ళ ప్రకాశరావు జ్యోతి ప్రకాశనము చేశారు.సభా సంచాలకులు గా పర్చూరి కృష్ణమాచార్యులు వ్యవహరించగ పృచ్ఛకులుగా గుత్తి విశ్వేశ్వరరావు (నిషిద్ధాక్షరి)వంగర శ్రీధర్ (సమస్య),చిలకపాటి శ్రీనివాసాచార్యులు(దత్తపది), కోటనాగేశ్వరరావు (వర్ణన), వలివేటి మురళీకృష్ణ (ఆశువు),పవని భాను చంద్రమూర్తి (యాంత్రికగణనము), కొసనం నాగమాంబ (వ్యస్తాక్షరి)వడలి రాధాకృష్ణ (అప్రస్తుత ప్రసంగం) వ్యవహరించారు.అనంతరం అవధాని మానేపల్లి నాగ కుమార శర్మ కి చిలకపాటి కృష్ణమాచార్యులు, రంగనాయకమ్మ సాహితీ పురస్కారం -2024 'ధారణా ధురీణ ' బిరుదు ప్రదానం చేయగా రావులకొల్లు వెంకట రంగాచార్యులు వేదాశీస్సులు అందజేశారు.బందా శక్తిధర్,ధర్మవరపు వెంకట రమణ,బాలాజీ తదితరులు పర్యవేక్షించారు.

పొలానికి దారి చూపించండి

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని రావివారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 20 కుటుంబాలు మా పొలానికి దారి చూపించండి అని సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మీకోసం కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1970 నుండి మా తాతల తరాల నుండి వారసత్వంగా బంజరు భూమిలో దాదాపుగా 20 కుటుంబాల వారిని సాగు చేసుకుంటున్నామని తెలిపారు. మా గ్రామానికి చెందిన సవలం పెద్దకోటయ్య కళ్ల గుంట వెంకట్రావు అనే వీరు ఇరువురు మా పొలానికి దిగువనున్న ఏరును కూడా కలుపుకొని మాకు దారు లేకుండా ఆక్రమించి అక్రమంగా రొయ్యల చెరువు సాగు చేస్తున్నారని తెలిపారు. గ్రామంలోని పశువుల మేత కోసం ఉన్న భూమిని సైతం ఆక్రమించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు ఆక్రమణదారునిపై చర్యలు తీసుకుని మా పొలానికి దారి చూపాలని కోరుకుంటున్నామని తెలిపారు. శ్రీహరి జాలరామయ్య మాల కొండయ్య కృష్ణ పాల్గొన్నారు.

నిజాయితీ అధికారులను నియమించండి

సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ పంచాయతీని కాపాడాలని నిజాయితీ గల పంచాయతీ అధికారిని నియమించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ కునివేదిక అందజేశామని సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ తెలిపారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలో జరుగుతున్న లోప భూయిష్ట పనులను ప్రజలకు అర్థం అవ్వాలని అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ పంచాయతీకి అర్హత కలిగిన అధికారులను నియమించకపోవడం గుమస్తా స్థాయిలో ఉండే వారిని ఈవోలుగా నిర్మించి అవినీతి మరక ఎక్కువగా ఉన్నవారిని నియమించడంతో భారీగా దోపిడీలు ఎప్పటినుండో జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఇచ్చే పన్నులను పంచాయతీకి రాకుండా సొంత జోబుల్లోకి వెళ్లే అధికారులు ఉండడంతో అభివృద్ధి కుంటుపడుతుందని ఎన్నో మార్లు పంచాయతీ సిబ్బందికి జీతభత్యాలు తమ సొంత నిధులు వెచ్చించామని అంతేకానీ పంచాయతీ సొమ్ము తాకలేదని తెలిపారు. గత ఎన్నో సంవత్సరాల నుండి అధికారుల చర్యల వల్ల పంచాయతీలో లోటు ఏర్పడిందని వాటిని మభ్యపెట్టడానికి కప్పిపుచ్చుతూ సర్పంచ్ పై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు ప్రధానంగా నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్లు పంచాయతీపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు పలుమార్లు చేయటం అధికారులు మారినప్పుడల్లా చర్యలు తీసుకోవాలని కోరడంపై తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే మూడు మార్లు ఒంగోలు జిల్లా స్థాయి అధికారులు విచారణ చేసి అవినీతి చేసిన పంచాయతీ అధికారుల వద్ద నుండి రావలసిన డబ్బును పంచాయతీకి జమ చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారని అయినా ఉద్దేశపూర్వకంగానే ఫిర్యాదులు చేస్తున్నారని తెలిపారు సింగరాయకొండ లోని ప్రతి పౌరుడు జనన మరణ ధ్రువీకరణ పత్రాలు ఆస్తుల వివరాల రికార్డులను అర్ధరాత్రి పూట దొంగిలించవలసిన అవసరం పంచాయితీ ఉద్యోగికి ఎందుకు కలిగిందని నేరుగా ప్రశ్నించారు. గతంలో చేసిన అవినీతిని బయటపడుతుందేమోనని అర్ధరాత్రి రికార్డులు దోచేశారని అందుకే మిగిలిన రికార్డులను భద్రపరచడానికి ప్రథమ పౌరురాలుగా రికార్డు రూమ్‌కి తాళం వేశానని వివరించారు. అదే సమయంలో పంచనామా చేస్తామని పలుమార్లు వాయిదా వేస్తూ నేను లేని సమయంలోనే ఈ తరహా చర్యలు చేపట్టడంపై పంచాయతీ లో జరుగుతున్న అధికారుల తీరును దారి మళ్ళించడానికి సర్పంచ్ పై ఆరోపణలు చేశారని అందుకే ఈ పత్రిక సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికైనా సింగరాయకొండకు అన్ని అర్హతలు కలిగిన పంచాయతీ అధికారిని నియమించాలని డిపిఓని కోరామని తెలిపారు. వార్డు సభ్యులు కరీం భాషా ముసిబు నౌషద్ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం గవినివారి పాలెం పంచాయితీ పుల్లాయ పాలెం గ్రామంలో చెత్త పేరుకు పోయింది. దీనితో అక్కడ దుర్గంధం వ్యాపించడంతో పాటు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో పడే వర్షంతో చెత్త తడిసి అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నది. స్థానికుల అభ్యర్థన మేరకు పేరుకు పోయిన చెత్తను అధికారులు, సిబ్బంది జేసిబిని ఉపయోగించి పరిశుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎం నీలిమ, సిబ్బంది,టీడీపీ నాయకులు నక్కల శ్రీను, వల్లు పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణ స్థలాలు పరిశీలన

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల పరిధిలో ఆక్రమణకు గురైన స్థలాలను జాతీయ రహదారి, రెవెన్యూ సిబ్బంది సోమవారం పరిశీలించారు. మండలంలోని రాజుపాలెం, దూపాడు, కేశినేని పల్లి గ్రామాల్లో అధికారులు పరిశీలించారు.ఈపరిశీలన మండల రెవెన్యూ ఇనిస్పెక్టర్ ముకుంద హరి,జాతీయ రహదారి బీవీ యస్ ఆర్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలన జరిగింది. ఈ గ్రామాల్లో ఆక్రమణ కు గురైన స్థలాన్ని గుర్తిని తమ స్థలం ఎంతవరకు ఉంది మార్క్ చేయడం జరిగింది. రాజుపాలెంలో కొంత మేర మాత్రమే ఆక్రమణ జరగగా, దూపాడు,కేసినేనిపల్లి గ్రామాల్లో ఎక్కువ స్థలం ఆక్రమణకు గురైనట్లు అధికారులు తెలుపుతున్నారు. దూపాడు బాలికల గురుకుల పాఠశాల, దూపాడు భారతీయ స్టేట్ బ్యాంక్,కేశినేని పల్లి గ్రామాల్లో కొన్ని గృహాలు ఉన్నాయి.బ్యాంక్, కేసినేని పల్లి గ్రామాల్లో స్థలం వివాదం కోర్టులో జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి సిబ్బంది మహేష్ ,రెవెన్యూ సిబ్బంది కాశీం,కృష్ణ రెడ్డి,సర్వేయర్లు అన్నారు.

చీమకుర్తి నూతన సీఐగా సుబ్బారావు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి నూతన సీఐగా ఎం సుబ్బారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వీరు గుంటూరు సిసిఎస్ లో పనిచేసి చీమకుర్తి సీఐగా రావడం జరిగింది.

వేద సాగు పొలాలను వ్యవసాయ సిబ్బంది పరిశీలన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న నానుడు వర్షాలు కారణంగా పిట్టలవానిపాలెం మండలంలో వరి వేద పెట్టిన పొలాలు, నారుమడిని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సందర్శించి పరిశీలించారు.ఎలాంటి ఇబ్బందులు లేవని వారు తెలిపారు.ప్రస్తుతానికి పడిన వర్షం రైతులకు ఎంతో మేలు చేసిందని ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బంది లేదని, జనము,జీలుగా, పిల్లి పెసర, వంటి పచ్చిరొట్ట విత్తనాలు జల్లి 40 రోజులు దాటినట్లయితే భూమిలో కలియుదున్నాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జీవి శేషమ్మ , ఏ పావని, సిహెచ్ సుదర్శన్‌రావు, అల్లాపురం గ్రామ సర్పంచ్, మంతెన గంగరాజు, రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : స్థానిక పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులకు యూనిఫామ్ ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, కృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు పూసూరు భూపాల్ రెడ్డి, ప్రేమానందం, ముప్పూరి రాము, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌలురైతు కార్డులపై అవగాహన

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలం బోట్లపాలెం రైతు సేవ కేంద్రం నందు కౌలు రైతులకు కౌలు కార్డు ల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ కౌలు భూములు సాగు చేస్తున్న ప్రతి రైతు కౌలు కార్డును తప్పనిసరిగా పొందవలెను. కౌలు కార్డు తీసుకోవడం ద్వారా తాము సాగు చేస్తున్న పంటకు ఎటువంటి నష్టము జరిగినచో నష్టపరిహారము, పంట బీమా బ్యాంకు నుండి రుణం పొందుటకు సులభతరంగా ఉండును అని తెలియజేశారు. కౌ వులు కార్డు యొక్క కాలపరిమితి 11 నెలలు వరకు ఉండును అని తెలియపరిచినారు ఆ తరువాత కాలపరిమితి ముగిసినాక వాటిని మరల కౌలు తీసుకున్నచో రెన్యువల్ చేసుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సుధాకర్ రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మాసుమ్ బాజీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా సోమవారం గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నిర్వహించినట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్వి రమణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కళాశాలలో స్కిల్ హబ్ అందిస్తున్న కోర్సులను నేర్చుకోవడంతో విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చుని చెప్పారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని అధ్యాపకులు కే. ప్రభుదాస్ జి. వేణు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్లాంటేషన్ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎం. రామచంద్రయ్య స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎస్. రమేష్ ల్యాబ్ అసిస్టెంట్ శివకుమార్ పాల్గొన్నారు.

విజృంభిస్తున్న డెంగ్యూ

నాయుడు పాలెంలో ఒకరు మృతి

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలో డెంగ్యూ డేంజర్ బెల్స్ మోగిస్తుంది. తూర్పు నాయుడుపాలెంలో యువకుడు డెంగ్యూ బారినపడి మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వారం రోజుల క్రితం ఓ యువకుడు జ్వరంతో బాధపడుతుండటంతో పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ నిర్ధారణ అయింది దీంతో ఆ యువకుడుని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. శనివారం అతను మరణించాడని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తెలియజేశారు. అయితే అతను డెంగ్యూ కారణంగా మృతి చెందలేదని గుండెపోటుతో మరణించాలని తెలపడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఒంగోలు ఆరోగ్య శాఖ సిబ్బంది మంత్రి ఇలా కల కావడంతో ఆ యువకుడు డెంగీతో మరణించిన విషయాన్ని గోప్యంగా ఉంచారని ప్రచారం జరుగుతుంది. మీడియాకు తెలియకుండా ఆదివారం నాయుడుపాలెం లో టంగుటూరు ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది డెంగ్యూ నివారణ కార్యక్రమం గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించారు. డెంగ్యూతో ఒక వ్యక్తి మృతి చెందాడు అంటే దాని తీవ్రత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముందుగా నివారణ చర్యలు చేపట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ విఫలం చెందిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

హీనంగా పారిశుద్ధ్యం :

డెంగ్యూ గురించి కేంద్ర ప్రభుత్వం నెల రోజుల నుండి రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంది. అయినప్పటికీ అధికారులు డెంగ్యూ గురించి ప్రచారాలు మాత్రం ఘనంగా నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్యం మండలంలోని టంగుటూరు మరియు పలు గ్రామాలలో హీనంగా ఉంది. మురుగు కాలువల లో మురుగు తొలగించి శుభ్రం చేయకుండా పారిశుద్ధ్య న్ని గాలికి వదిలేసి డెంగ్యూ ప్రచార కార్యక్రమాలను మాత్రం ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామాలలో పట్టణాలలో పారిశుద్ధ్యం కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నప్పటికీ అధికారులు చలనం లేనట్టుగా వ్యవహరిస్తున్నారు. పారిశుద్ధ్యాన్ని తొలగించకుండా డెంగ్యూ నివారణ ఎలా సాధ్యమని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం

మురుగు కాలువల దగ్గర దోమల నివారణ మందు చల్లడం గానీ బ్లీచింగ్ వంటి వాటితో శుభ్రం చేయడం కానీ అలాంటి కార్యక్రమాలు ఏవి చేపట్టడం లేదని అలకూరపాడు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డెంగ్యూ నివారణ కోసం ప్రచారాలు చేయడమే కాకుండా పారిశుద్ధ్యం తొలగించి డెంగ్యూ మహమ్మారి నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనది

సయ్యద్ ముహీబుర్ రహమాన్

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని అల్ - ఫిత్రా స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ సయ్యద్ ముహీబుర్ రహమాన్ అన్నారు.మండలంలోని చందోలు గ్రామంలోని అల్ - ఫిత్రా స్కూల్ వారి ప్రాంగణంలో స్కూల్ ప్రిన్సిపాల్ జైనుల్ అరబ్ పర్యవేక్షణలో టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉత్తమమైనదని, ప్రతి టీచర్ ఒక ఆదర్శవంతమైన టీచర్ అవ్వడానికి కొన్ని గుణాలను పెంపొందించుకోవాలని చెప్పారు.మంచి ఉపాధ్యాయుడిని పొందిన ఏ బిడ్డ కూడా అనాథ అవ్వదని, ఎన్నో ఉదాహరణలతో, సైకాలజికల్ అభ్యాసాలతో యోచన చేసే విధంగా, హృదయానికి హత్తుకు పోయేలా

వివరించారు.స్కూల్ కరెస్పాండెంట్ షేక్ ఫిరోజ్ బాషా మాట్లాడుతూ ప్రతి టీచర్ కూడా తాము పని చేసే పాఠశాలను తమ సొంత పాఠశాలగా భావించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం మనస్ఫూర్తిగా శ్రమించాలని, టీచర్ల యొక్క శ్రమ వెలకట్టలేనిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లికి చెందిన లిటిల్ హార్ట్స్ స్కూల్ టీచర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

శంకరరావు సేవలు అభినందనీయం

- కేసన శంకరరావు పోస్టు స్టాంపుల ఆవిష్కరణ
- రెయిన్ కోటుల పంపిణీ
- అనాథ పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - బాపట్ల : బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పుట్టినరోజు సందర్భంగా కేంద్ర తపాలా శాఖ అధికారికంగా ఆయన ఫోటోతో ముద్రించిన మై పోస్టల్ స్టాంపుని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆవిష్కరణ చేసి శంకర్రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు కేసన శంకరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. వికలాంగులకు రెయిన్ కోటుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీను, బిసి సంక్షేమ సంఘం

గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారుడు నటరాజన్, కార్యదర్శులు మారం రవికుమార్ ఎన్.ఎస్.పి రాజు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ, నాయకులు రఘు రామయ్య, రాంబాబు, పత్తిపాటి సాయి గోపి, పద్మ, చేజర్ల పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దామచర్ల జయంతి

విశాలాంధ్ర-టంగుటూరు : ఘనంగా మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 95 వ జయంతి వేడుకలు టిడిపి నేతలు నాయకులు కార్యకర్తలు సమక్షంలో జరిగాయి. నీతికి నిజాయితీగా ప్రజలు మన్ననలు పొందిన రాజకీయ నేత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు అని మంత్రి డాక్టర్ డోలా బాలా వీరాంజనేయ కొనియాడారు. పెద్దాయన ఆశయాలు కొనసాగిస్తా. రాబోయే రోజుల్లో కొండెపి నియోజకవర్గం ను అభివృద్ధి చేస్తామని టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. మండలంలోని తూర్పు నాయుడు పాలెంలో టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 95వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి. టిడిపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య. మాజీ ఎంపీపీ టిడిపి నేత చదలవాడ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా మాట్లాడుతూ కొండెపి నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు తో ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి హోదాలో మాజీ మంత్రి స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు నిజాయితీగా రాజకీయం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రతి గ్రామంలో సమస్యలు పరిష్కారం చేస్తా. రోడ్లు అభివృద్ధి చేస్తా. ప్రజానేత ఏలా ఉండాలో రాబోయే రోజుల్లో ప్రజలకు అర్థమయ్యేలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ పెద్దాయన తాతయ్యా అడుగు జాడల్లో నడుస్తూ కొండెపి నియోజకవర్గంను అభివృద్ధి చేస్తాం. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్. ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ సర్పంచ్ బెల్లం జయంత్. టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కెన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసన శంకరరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు కేశన శంకరరావు జన్మదిన వేడుకలు ఒంగోలు నగరంలోని బాలికల బీసీ హాస్టల్ నందు జరుపుకున్నాము వారి పుట్టినరోజు సందర్భంగా హాస్టల్ నందు బాలికలకు కావాల్సిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ నాగరాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ అజీజ్,జిల్లా ఉపాధ్యక్షులు దోమల పుల్లయ్య ఒంగోలు నగర అధ్యక్షులు మోటే భాస్కర్,నగర ప్రధాన కార్యదర్శి శివ బ్రహ్మచారి వంకేశ్వరం గోవింద్,నాగాంజనేయులు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో చిన్న పీర్ల షరగత్ బ్రహ్మోత్సవం

విశాలాంధ్ర-పామూరు : మొహర్రం పండుగ వేడుకల్లో భాగంగా చిన్న పేర్ల షరగత్ బ్రహ్మోత్సవాలను హిందూ ముస్లిం భక్తులు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్‌లో ఉన్న సర్కార్ చావడి, పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న చావడి, సివిఎస్ పురం రోడ్డులో గల చావడిలలో ముస్తాబైన పీర్లు గ్రామోత్సవంలో కనిగిరి, సీవీఎస్ పురం, నెల్లూరు రోడ్ల కూడలిలో పీర్లు సలాం అందుకున్న దృశ్యంతో భక్తులు భక్తి పారవశ్యం పొందారు.

సాగుకు సకాలంలో నీరందించాలి

- కలెక్టర్‌కు బీఎస్పీ నేతలు వినతి

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : ఖరీఫ్ సీజన్ దృష్టిలో ఉంచుకొని పంట పొలాలకు నీరు అందించే కాలువలు, లాకులు, చపాటలు, మరమ్మతులు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక గుదే రాజారావు బీఎస్పీ నాయకులు తొ కలసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మేలు కలిగేలా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు నీరు పారుదల శాఖ ఎస్ ఈ ని కలసి పంట కాలువలు మరమ్మత్తులు గురించి ప్రస్తావించగా ఎస్ఈ చేయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు తురుమెళ్ళ అమ్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల స్విమ్మర్లుకు పతకాల పంట

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన బాపట్ల స్విమ్మర్లు ఇండోర్‌లో మంతెన నాగ రోహన్, భూపతి రాజు దీక్ష లను జిల్లా సెక్రెటరీ మురళి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్‌లో జరిగిన అంతర్ జిల్లాల 9వ రాష్ట్రస్థాయి జూనియర్,సబ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో బాపట్ల ఈతగాళ్లు పది బంగారు పథకాలు మూడు కాంస్య పతకాలు సాదించారన్నారు. గ్రూప్ 2 లో సిహెచ్ అవిఘ్న 200 బ్యాక్ స్ట్రోక్, 100 బ్యాక్ స్ట్రోక్,50 బ్యాక్ స్ట్రోక్, 100 ఫ్రీ స్టైల్, 50 ఫ్రీ స్టయిల్ నందు మొదటి స్థానం సాధించి ఐదు బంగారు పతకాలు సాధించారన్నారు.గ్రూప్ 2 లో కే లాస శ్రీ 800 ఫ్రీ స్టైల్, 400 ఫ్రీ స్టైల్, 400 ఐ ఎం, 200 ఐఎం నందు నాలుగు బంగారు పతకాలు సాధించిందన్నారు. గ్రూప్ 1 లో బేతాళం హర్షవర్ధన్ రాజు 1500 ఫ్రీ స్టైల్, 200 బ్యాక్ స్ట్రోక్ ,100 బ్యాక్ స్ట్రోక్ నందు మూడు కాంస్య పతకాలు సాధించని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా స్విమ్మింగ్ సెక్రటరీ మంతెన నాగ మురళి ఆట గాళ్లని కోచ్ జి సురేష్, ఖాజాని అభినందించారు.

ములాఖాత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర

విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : బ్యాంక్ అధికారులతో మంగళవారం జరిగే మాజీ సైనికుల ములాఖాత్ సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. బాపట్లటౌన్ లోని విజయలక్ష్మి పురం మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో తాండ్ర సాంబశివరావు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఉన్న మాజీ సైనికులకు నేడు సాయంత్రం 5 గంటలకు మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బాపట్ల మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్, బ్యాంక్ అధికారులతో మాజీ సైనికుల ములాఖాత్ సమావేశానికి వస్తున్నాయన్నారు. మాజీ సైనికుల, విడోస్ అదేవిధంగా వార్ విడోస్ లు బ్యాంక్ నుండి ఎదుర్కొంటున్న అనేక పెన్షన్ సంబంధిత సమస్యల పరిష్కారాల కోసం, మాజీ సైనికులకు స్టేట్ బ్యాంక్ అందించు సదుపాయాలు వినియోగించుకోవాలన్నారు.

దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ఆర్డీవో హేలా షారోన్

విశాలాంధ్ర – రేపల్లె : ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖ అధికారులు సత్వరం పరిష్క రించాలని పెండింగ్‌లో ఉంచవద్దని ఏ వారం వచ్చిన దరఖాస్తులు ఆవారమే పరిష్క రించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆర్డీవో హేలా షారోన్ సూచించారు.రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక జరిగింది. మొత్తం ఐదు దరఖాస్తులు వచ్చాయని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారిహేలా షారోన్ తెలిపారు.నగరం మండలం, మంత్రిపాలెం గ్రామ ప్రజలు తమ పొలాలకు వెళ్ళు డొంక మార్గమును జక్కా శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆక్రమించారని ఆక్రమణలను తొలగించవలసిందిగా కోరుతూ చెరుకుపల్లి మండలం రాంబొట్లవారిపాలెం గ్రామానికి చెందిన డొక్కా ప్రేమ కుమారి భర్త విజయేంద్రరావు తనకు ఉన్న 28 సెంట్లు పొలమును ఆన్‌లైన్ ఎక్కించవలసిందిగా,నగరం మండలం దూలిపూడి గ్రామమునకు చెందిన కోరగంటి ఆనంద వర కుమార్ అనువారు రెండు లక్షల యాభై వేల రూపాయలు రైల్వేలో రైల్వే టీసీ ఉద్యోగం ఇస్తానని మోసం చేసి పోదిలి అనిల్ కుమార్ అనే వ్యక్తికి ఇచ్చిననాని సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుతూ నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామ సచివాలయం నందు అర్హత లేని ఓల్డేజ్ పెన్షన్లను ఎంక్వయిరీ చేయవలసిందిగా కోరుతూ నిజాం పట్నం మండలం అడవులదీవి గ్రామ సచివాలయం నందు తనకు ఉన్న రేషన్ కార్డును రద్దు చేశారని కోరుతూ దరఖాస్తు అందజేశారని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు ,రెవిన్యూ ,ఆర్డీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్య

మత్తి భాస్కరరావు

విశాలాంధ్ర – నిజాంపట్నం : విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జనసేన పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త మత్తి భాస్కరరావు అన్నారు.సోమవారం మండలంలోని ముత్తుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అయన హాజరై విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం అభివృద్ధి చేసి విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు.విద్యను ప్రోత్సాహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న విద్య కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మైలా నరేష్ యాదవ్ మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో రేపల్లె నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందబోతుందని చెప్పారు.కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, విద్య ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఎనలేని కృషి చేస్తుందని చెప్పారు.పాఠశాల అభివృద్ధికి ఎప్పుడు తనవంతు సహకారం అందిస్తానని, విద్యార్థులు బాగా చదువుకొని క్రమశిక్షణతో మెలిగి మంచి ప్రయోజకులుగా తయారై గ్రామానికి, పాఠశాల మంచిపేరు తీసుకు రావాలని సూచించారు.అనంతరం మత్తి భాస్కం రావు, మైలా నరేష్ యాదవ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.వనజాక్షి, ఉపాధ్యా యులు కలిసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఈదుపల్లి టీడీపీ నాయకులు ఆళ్ల పూర్ణ, ముత్తుపల్లి టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరాధ్యుల నాగరాజు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ రత్నబాబు, పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదు చట్టపరిధిలో పరిష్కరించాలి

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు

విశాలాంధ్ర – బాపట్ల : ప్రతి ఫిర్యాదు చట్టపరిధిలో పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్య క్ర మం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచా రణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకొని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు సమస్యలపై 43 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సిహెచ్. సింగయ్య , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హేతువాద సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర – బాపట్ల : ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నుకున్నారు. 23 వ ద్వైవార్షిక మహాసభ స్థానిక ఎన్జీవో హోంలో జరిగింది. అధ్యక్షులుగా కరణం రవీంద్ర బాబు, ఉపాధ్యక్షులుగా కరి హరిబాబు,లియాఖత్ ఆలి,ప్రధాన కార్యదర్శిగా షేక్ దరియావలి,సహాయ కార్యదర్శులుగా డి.రాజశేఖర్, సింహాద్రి యల్లమందారెడ్డి,ట్రెజరర్: రేజేటి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు షేక్ బాబు, జి.పర్వతయ్య,కె.వి.వి. సత్యనారాయణ,వరికూటి వెంకటేశ్వర్లు, బందారు సురేష్,జి.వెంకటేశ్వరరావు,పెంట్యాల రాజా, తూమాటి హరిబాబు,కాకర్ల వెంకటేశ్వర్లు, కాకి రాజశేఖర్, షేక్ ముర్తూజ,నరాలశెట్టి రామ మూర్తి,ఆర్.జగపతి రాజు, బి.హుస్సేని,కె. కన్నయ్య,ఆలూరి ప్రఫుల్లచంద్ర,టి.రాధాకృష్ణ మూర్తి,యు.దేవపాలన,కళ్యాణం చంద్రశేఖర్, నందం వెంకటశ్యామ్, కుర్రా హనుమంతరావు, మేడూరి సత్యనారాయణ. అందెల మల్లేశ్వరరావు,వి.ఆదిశేషయ్య,వి.చంద్రశేఖర్,హసన్ తార,గోరంట్ల శాంతారామ్, షేక్ చిన మస్తాన్,అబ్రహాం లింకన్‌లను ఎన్నుకున్నారు.

కలెక్టర్‌ను కలిసిన కమీషనర్ నిర్మల్‌కుమార్

విశాలాంధ్ర – బాపట్ల : జిల్లా కలెక్టర్ వెంకటమురళిని బాపట్ల మున్సిపల్ కమీషనర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేశారు. కలెక్టర్ కమీషనర్‌తో పలు విషయాలపై చర్చించారు.